తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
24 ఏప్రిల్ 2024
పేజీలు : 08



# మధు మెదక్ ఎంపిగా గెలిచి రా..
## గ్రౌండ్ అంతా మనకే అనుకూలంగా ఉంది

- కాంగ్రెస్ క్యాడర్ అంత కసితో పని చేస్తోంది
- ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి
- నీలం మధుకు కాంగ్రెస్ పార్టీ బీఫామ్ అందజేత
- పాల్గొన్న టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్లు మహేష్ కుమార్ గౌడ్, జగ్గారెడ్డి, హరగోపాల్

**హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :**
మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా గెలిచి రావాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కి ఏఐసిసి కార్యదర్శి రోహిత్ చౌదరి, వేం నరేందర్ రెడ్డి సూచించారు. మంగళవారం టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్లు జగ్గా రెడ్డి మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, హరగోపాల్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ బీఫామ్ నీలం మధు తీసుకున్నారు. ఈ సందర్భంగా రోహిత్ చౌదరి మాట్లాడుతూ.. మెదక్ పార్లమెంట్ పరిధిలో గ్రౌండ్ అంతా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉందన్నారు. వల్ల లక్షల రూపాయల నష్టం వాటిల్లింది. ఎందుకంటే ప్రమాదంలో 16 కార్లు బూడిదయ్యాయి. దాంతో భారీ ఆస్తి నష్టం ఏర్పడింది. ప్రమాదం వివరాలు ఇలా ఉన్నాయి. గత కొన్ని రోజులుగా వరుస అగ్ని ప్రమాదాలు చోటు చేసు కుంటూ.. భాగ్యనగర వాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. వేసవి ప్రారంభం అయిన దగ్గర నుంచి నగరంలో నిత్యం ఎక్కడో ఓ చోట అగ్ని ప్రమాదాలు జరగుతూనే ఉన్నాయి. ప్రమాదాలను నివారించడానికి ఎన్ని చర్యలు చేపట్టినా.. ముంద జాగ్రత్తలు పాటించినా సరే.. అగ్ని ప్రమాదాలు మాత్రం ఆగటం లేదు. ఇక తాజాగా.. హైదరాబాద్ యూసఫ్‌గూడలో మంగళవారం తెల్లవారు ఝామున భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. సెకండ్ హ్యాండ్ కార్లు విక్రయించే 'నాని కార్స్' గ్యారేజీలో ఈ అగ్ని ప్రమాదం వెలుగు చూసింది. ఘటన చోటు చేసుకున్న గ్యారేజీలో మ్మొత్తం 20 కార్లు ఉండగా.. వాటిల్లో 16 కార్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. దాంతో భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలిసింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రెండు ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటల్ని అదుపులోకి తీసుకొచ్చారు. కార్ గ్యారేజీ పక్కనే పక్కనే నివాస భవనాలు ఉండటంతో.. మంటలు అటు వ్యాపించి.. వాటికి అంటుకోకుండా నివారణ చర్యలు తీసుకున్నారు. 20 కార్లలో 16 కార్లు కాలి బూడిదవ్వగా.. మరో నాలుగు కార్లకు నిప్పంటుకోకుండా అగ్ని మాపక సిబ్బంది చర్యలు తీసుకున్నారు. తెల్లవారుజామున 4 గంటల సమయంలో అగ్ని ప్రమాదం జరిగినట్లు అగ్ని మాపకశాఖ అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని.. ప్రాణ నష్టం వాటిల్లలేదని తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను ఆరా తీసే పనిలో ఉన్నారు. ఇక కొన్ని రోజుల క్రితం నాగర్ కర్నూలు జిల్లాలోనూ భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. జిల్లా కేంద్రంలోని శ్రీపురం చౌరస్తాలో అర్ధరాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఫుట్‌పాత్ పక్కనే ఉండే 5 దుకాణాలు అగ్ని ఆహుతయ్యాయి. రాత్రి సమయంలో ప్రమాదం జరగటంతో ఎలాంటి ప్రాణ నష్టం చోటు చేసుకోలేదు. భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు షాపు యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు.



# యూసఫ్‌గూడలో భారీ అగ్నిప్రమాదం
## కాలి బూడిదైన 16 కార్లు
### మంటల్ని అదుపులోకి తీసుకొచ్చిన ఫైర్ సిబ్బంది



**హైదరాబాద్,ఏప్రిల్ 23 (జనంసాక్షి) :**
వేసవి కాలం వచ్చిందంటే చాలు.. అగ్ని ప్రమాదాల సంఖ్య భారీగా పెరుగుతుంది. మండే భానుడు.. అగ్ని దేవుడిని ఆకర్షిస్తాడేమో తెలియదు కానీ వేసవిలో మాత్రం అగ్ని ప్రమాదాల సంఖ్య భారీగా ఉంటుంది. కొన్ని సార్లు వీటి వల్ల ప్రాణనష్టం సంభవిస్తే.. చాలా సందర్భాల్లో మాత్రం ఊహించని రీతిలో ఆస్తి నష్టం వాటిల్లుతుంది. కోట్ల రూపాయల విలువైన సొత్తు అగ్నికి ఆహుతై.. బూడిద మిగులుతుంది. ఇక తాజాగా భాగ్యనగరంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటన మిగితా 2లో

## రెండో సెట్ నామినేషన్‌కు తరలిరండి

- కాంగ్రెస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి విజ్ఞప్తి



### భారతీయ జనతా పార్టీతోనే
# దేశం అభివృద్ధి

- ప్రతి కార్యకర్తకు తోడుంటా.. భవిష్యత్తు మీ అభ్యున్నతికి పాటుపడుతా
- సాధ్యం కానీ హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం
- చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి 2





## వందశాతం ఓటింగ్ జరిగేలా ప్రజలను చైతన్యవంతం చేయాలి 2

- ఏప్రిల్ 26 నుండి మే 4 వరకు ఓటర్ స్లిప్పుల పంపిణీ
- సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు

# కాంగ్రెస్ పార్టీ జనజాతర సభకు బయలుదేరిన నాయకులు

- పీసీసీ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్
- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మ



**కద్తాల్ ఏప్రిల్ 23(జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లు రవి గెలుపే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి సమక్షంలో నాగర్ కర్నూల్ కలెక్టర్ ఆఫీసులో నామినేషన్ సమర్పించిన పిదప బీజనపల్లిలో అభ్యర్థి డా,మల్లురవి ఎన్నికల ప్రచారంలో భాగంగా జనజాతర బహిరంగ సభకు వెళ్తున్న వాహనాలను రాష్ట్ర కాంగ్రెస్ పిసిసి సభ్యులు ఆళ్ల శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ్మ,అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు బిచ్య నాయక్,జెండా ఊపి వాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో 14 పార్లమెంటు సీట్లు తప్పక గెలుస్తామని అన్నారు.ప్రజా పాలనలో సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి బిక్యనాయక్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్,ఎస్సీ సెల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కంబాల రామకృష్ణ,మండల కోఆప్షన్ సభ్యుడు జహంగీర్ బాబా,చేగురి వెంకటేష్,భాస్కర్ రెడ్డి,జాంగిర్ అలీ,మోత్య నాయక్,శ్రీనివాస్ రెడ్డి,దుర్గా రెడ్డి,క్యామ రాజేష్,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాలరాజ్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరులో ఘనంగా హనుమాన్ జయంతి శోభాయాత్ర వేడుకలు



**మొయినాబాద్, ఏప్రిల్ 23,(జనం సాక్షి):** మండల పరిధిలోని చిలుకూరులో ఘనంగా హనుమాన్ జయంతి శోభాయాత్ర వేడుకలు నిర్వహించారు చిలుకూరు గ్రామం నుంచి చిలుకూరు బాలాజీ దేవాలయం వరకు ర్యాలీగా వెళ్లిన అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శోభాయాత్రలతో భారతదేశంలో సంస్కృతీ, సాంప్రదాయాలు పెంపొందడంతో పాటూ దేశ భక్తి కూడా పెరుగుతుందన్నారు హనుమాన్ జయంతి శోభాయాత్ర జరపడం చాలా సంతోషంగా ఉందని అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు గున్నాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ హనుమాన్ జయంతి దిగ్విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు కుల మతాలకు అతీతంగా హిందూ బంధువులంతా ఏకమై శోభాయాత్రలో మతసామారస్యం వెల్లువిరిసిందని అన్నారు రాజకీయాలకు అతీతంగా చిన్న పెద్ద అనే తేడా లేకుండా గ్రామ ప్రజలంతా శోభాయాత్ర ఊరేగింపులో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ నక్షత్రం జెవంత్, మాజీ సర్పంచ్ స్వరూప ఆంద్రూ,మాజీ ఉపసర్పంచ్ సుధాకర్ రెడ్డి, స్థానిక సీఐ పవన్ కుమార్ రెడ్డి ,ఎస్సై,బిజెపి సీనియర్ నాయకుడు మంచిరేవుల శ్రీరాములు ముదిరాజ్, బిజెపి సీనియర్ నాయకుడు మాజీ ఎంపీటీసీ సహదేవ్ గౌడ్, మాజీ ఎంపిటిసి మంగలి పెంటయ్య , దర్గ మహేందర్, మల్ రెడ్డి,బిజెపి సీనియర్ నాయకుడు గరుగురాజు , జొన్నాడ యాదయ్య ముదిరాజ్, చదువు రామ్ చందర్ ముదిరాజ్, మాజీ వార్డు మెంబర్లు శ్రీనివాస్ ముదిరాజ్, కొండిగారి దావీద్ ,దేవులపల్లి వెంకటేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కాసాని నామినేషన్‌కు తరలివెళ్లి మీర్పేట్ బిఆర్ఎస్ శ్రేణులు



**మహేశ్వరం, ఏప్రిల్ 23 (జనం సాక్షి) :** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మీర్‌పేట్, జిల్లేలగూడ నుండి మన "చేవెళ్ల పార్లమెంట్ బి.ఆర్.యస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముధిరాజ నామినేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కే.టి.ఆర్, మాజీమంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి పిలుపు మేరకు మీర్‌పేట్ బి. ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ అభిమానుల బలగంతో చందన చెరువు కట్ట మైసమ్మ దేవాలయం నుండి బయలుదేరి రాజేంద్ర నగర్ యం.ఆర్.ఒ కార్యాలయంకు నామినేషన్ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి మీర్ పెట్ మునిసిపల్ కార్పోరేషన్ మేయర్ శ యం.దుర్గాదీప్ లాల్ చౌహాన్ ,డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి ,ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి ,కార్పోరేటర్లు,కాంటేస్టేడ్ కార్పోరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు,డివిజన్ అధ్యక్షులు,వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష గౌడ్,జనరల్ సెక్రటరీ శ్రీను నాయక్ పాల్గొన్నారు.

## సోమనాథ క్షేత్రంలో ఆది పరాశక్తి స్వరూప మహాఖాళీ విగ్రహం ప్రతిష్ట



ఎల్‌బి నగర్ ఏప్రిల్ 24(జనం సాక్షి ) బి.యన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సోమనాథ క్షేత్రంలో ఆదిపరాశక్తి స్వరూప మహంకాళి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో బియన్‌రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు అమ్మవారి దివ్య ఆశీస్సులు పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కౌశిక్ మహర్షి, వినిల్ మహర్షి, చిన్న యాదవ్, కిషోర్, భార్గవ్ పాల్గొన్నారు.

# ఎర్రబోడలో సమస్యలపై ఆత్మీయ సమ్మేళనం



**రాజేంద్రనగర్ ఎప్రిల్ 23 (జనం సాక్షి) :** ఎర్రబోడ గ్రామ ప్రజల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమం సీనియర్ కాంగ్రెస్ నాయకులు సామా ఇంద్రపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగగా బస్తీ ,కాలనీవాసులు తమ కాలనీలలో ప్రధాన సమస్యలుగా కరెంటు తీగలు ఇంటి పైనుంచి వ్రేలాడుతుండడంతో ఎప్పుడు ఏమైవుతుందో ప్రమాదకరంగా మారడంతో పాటు, అదనపు అంతస్తుల నిర్మాణంకు అడ్డుగా వైర్లు ఉండటం తో నిర్మాణం చేపట్టకపోవడం, స్ట్రీట్ లైట్లు,దహన సంస్కారాలకు పబ్లిక్ బోర్లు లేకపోవడం, ఇక్కడి ప్రజలకు కమ్యూనిటీ హాలు, సమైక్య పొదుపు సంఘము, బస్తీ దవాఖాన, అంగన్వాడి భవనాలు నిర్మించాలని ,బస్తీ ప్రజలు సీనియర్ నాయకులు సామా ఇంద్రపాల్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం లోని పథకాలు గడపగడపకు అందిస్తానని హామీ ఇచ్చారు.

# యూసఫ్‌గూడలో భారీ అగ్నిప్రమాదం

మహానేత, మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ ప్రతినిధి వహించిన మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్టాత్మకమన్నారు. ఇందిరా హాయంలోనే మెదక్ పార్లమెంటు పారిశ్రామికంగా అభివృద్ధి చెంది ఇక్కడ ప్రజలకు విరివిగా ఉపాధి అవకాశాలు దొరికి ఆర్థికంగా అభివృద్ధి చెందారని తెలిపారు. గత 25 ఏళ్లుగా రెండు పార్టీల పార్లమెంట్ సభ్యులు మెదక్ కు చేసింది శూన్యమని ప్రజలంతా విశ్వసిస్తున్నారని స్పష్టం చేశారు. మెదక్ పార్లమెంట్ పై కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలనే కసితో క్యాడర్ అంతా పని చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే పార్లమెంటులో మళ్ళీ అభివృద్ధి సాధ్యమని నమ్మిన ఓటర్లంతా కాంగ్రెస్ పార్టీవైపు చూస్తున్నారని, ఇదే ఊపులో మెదక్ పార్లమెంట్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ.. పేదింటి బిడ్డనైన తనను నమ్మి బీసీవర్గాలకు ప్రాధాన్యతను ఇచ్చి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అవకాశం కల్పించిన కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులతో కలిసి సమన్వయంతో పనిచేసి ఇందిరమ్మ ప్రాతినిథ్యం వహించిన మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండో సెట్ నామినేషన్‌కు తరలిరండి

## కాంగ్రెస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి విజ్ఞప్తి

**హైదరాబాద్ (జనంసాక్షి) :** శుభప్రదమైన ఆంజనేయ స్వామి జయంతి రోజున తన మొదటి సెట్ నామినేషన్ వేయడం ఆ భగవంతు డి దివ్యమైన ఆశీస్సులుగా భావిస్తు న్నట్టు కాంగ్రెస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నాతోపాటు తాండూరు ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి అన్న, చేవెళ్ళ, రాజేంద్రనగర్ ఇంఛార్జీలు భీం భరత్ అన్న, కస్తూరి నరేందర్ అన్న తదితరులు న్నారు. రెండో సెట్ నామినేషన్ను ఏప్రిల్ 25వ తేదీ(గురువారం) జన ప్రభంజనంతో జైత్రయాత్రగా భారీ ర్యాలీగా కదలి చేవేళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి తెలంగాణ ముఖమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (ఐఎన్సీ) అభ్యర్థిగా చేవెళ్ళ పార్లమెంట్ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంకకు గురువారం నామినేషన్ సమర్పించనున్నా నని తెలిపారు. నామినేషన్ దాఖలు కార్యక్రమానికి భారీ సంఖ్యలో రావాలని ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తున్నట్టు విజ్ఞప్తి చేశారు.

# భారతీయ జనతా పార్టీతోనే దేశం అభివృద్ధి.



**తాండూరు ఏప్రిల్ 23(జనంసాక్షి) :** బిజెపితోనే దేశం అభివృద్ధి జరుగుతుందని చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తాండూరు పట్టణం ఎంపిటి పంక్షన్ హాల్లో నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న 20 రోజులు నాయకులు, కార్యకర్తలు కలిసి మహాయజ్ఞం దిగ్విజయంగా పూర్తి చేయాలని సూచించారు. బూత్ కమిటీలే పార్టీకి పునాదులన్నారు. పరీక్షలు రాసే విద్యార్థుల మాదిరి కార్యకర్తలు సంసిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.రానున్న 255 గం"లలో ప్రతి గడపను వీలైనన్ని సార్లు తట్టాలన్నారు.సాధ్యం కానీ హామీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు.మందు, బిర్యానీల పంపిణి లే కాంగ్రెస్ పార్టీ ఎజెండా అని తెలిపారు.సి ఏ ఏ పథకాన్ని ముందుగా కాంగ్రెస్ పార్టీ నే తెచ్చింది, ఇప్పుడు అడ్డుకుంటుంది. కాంగ్రెస్ చేసిన తప్పులను బీజేపీ చేసిందని దుష్ప్రచారం చేస్తున్నారు.బిజెపితోనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.చిత్తశుద్ధితో పనిచేసి పార్టీ విజయానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు.తాండూరులో బీజేపీ మొదటి స్థానంలో మూడవ స్థానానికే పరిమితమైన కాంగ్రెస్ పార్టీ అని జోశ్యం చెప్పారు.మోడీ వలన గెలుపు సుస్థిరం. కానీ ఆ గెలుపు ప్రతి కార్యకర్తకు చెందాలన్నారు.ప్రతి కార్యకర్తకు తోడుంటా..భవిష్యత్తు మీ అభ్యున్నతికి పాటుపడుతూచేవెళ్ల పార్లమెంట్ స్థానం బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిబిజెపిలో చేరిన ఏం.పి.టి.సి., సర్పంచులు, టి.ఆర్.ఎస్., కాంగ్రెస్ నుండి 200 మంది నాయకులుఈ సందర్భంగా మోడీ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా తాండూరు ప్రాంతానికి చెందిన మాజీ కౌన్సిలర్ సీనియర్ నాయకులు ముజీబ్, జీవన్గీ మాజీ ఏం.పి.టి.సి. మల్లిఖార్జున్, మంతటి సర్పంచ్ దశరథ్, గుండ్ల మడుగు తండ సర్పంచ్ జాదవ్ దశరథ్, కాసింపూర్ సర్పంచ్ వెంకటయ్య, పర్వతపల్లి సర్పంచ్ చాంద్ పాషా తో పాటు సుమారు 200 మంది వివిధ పార్టీలకు చెందిన యువ నాయకులు, కార్యకర్తలు బిజెపి లో చేరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వందశాతం ఓటింగ్ జరిగేలా

# ప్రజలను చైతన్యవంతం చేయాలి

**తాండూరు ఏప్రిల్ 23(జనంసాక్షి) :** పార్లమెంటు ఎన్నికల్లో వందశాతం ఓటింగ్ జరగడానికి అన్ని పార్టీల ప్రతినిధులు ప్రజలను చైతన్యవంతం చేయాలని సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు పేర్కొన్నారు.మంగళవారం తాండూర్ సహాయ రిటర్నింగ్ అధికారి ఆర్.డి.వో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు, తహసిల్దార్లకు పార్లమెంట్ ఎన్నికలపై అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు, ఓటరుగా నమోదైన ప్రతి ఓటరు స్వేచ్ఛాయుత వాతావరణంలో, నైతికతతో ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా 100శాతం పోలింగ్ జరిగేలా ఓటర్లకు అందరికీ అవగాహన కల్పించాలని అన్ని రాజకీయ పార్టీ నాయకులకు తెలిపారు. ఈ నెల 26 నుండి మే 4 వరకు ఓటర్లందరికి ఓటర్ స్లిప్పుల పంపిణీ సంబంధిత బూత్ లెవల్ అధికారులచే పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు రాజకీయ పార్టీల ప్రతినిధులు అందరికీ సమాచార నిమిత్తం తెలపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఓ. లావణ్య, తహసిల్దార్లు తారా సింగ్, కిషన్, వెంకటేష్, ముని రుద్దీన్, రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రమిద్దాం.. నీలం మధును గెలిపిద్దాం

## సైనికులై.. కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలి

- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ సురభి
- చిట్కుల్ ఎంపీ అభ్యర్థి క్యాంప్ ఆఫీసులో మెదక్ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ మీటింగ్
- హాజరైన ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ లీడర్లు
- వివిధ ప్రాంతాల్లోని ఆలయాల్లో పూజలు, మధుకు ఘన సన్మానాలు





**పటాన్‌చెరు, ఏప్రిల్ 23 (జనంసాక్షి)**

యువ నేతలంతా సైనికుడిలా పనిచేసే కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ సురభి పిలుపునిచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఎలాగైతే యూత్ కాంగ్రెస్ పనిచేసిందో.. ఈ పార్లమెంట్ ఎన్నికలలో మరింతగా శ్రమించి అభ్యర్థుల గెలుపులో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. చిట్కుల్ లోని ఎంపీ అభ్యర్థి క్యాంప్ ఆఫీసులో మెదక్ పార్లమెంట్ యువజన కాంగ్రెస్ సన్నాహక సమావేశం మంగళవారం నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి సురభి, ఎంపీ అభ్యర్థి నీలం మధు, సంగారెడ్డి తూర్పు జయరెడ్డి, దుబ్బాక ఆకాంక్ష, పటాన్‌చెరు నరేష్ యాదవ్, నర్సాపూర్, గజ్వేల్, మెదక్, సిద్దిపేట యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్లు హాజరయ్యారు. సురభి మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఎన్ఎస్‌యుఐతో పాటు యూత్ కాంగ్రెస్‌లో నూతన ఉత్సాహం నెలకొందన్నారు. ఇదే ఉత్సాహంతో ఈ పార్లమెంట్ ఎన్నికలలో పనిచేయాలన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాలుగు నెలల్లోనే ఐదు క్యారెంటీలను అమలు చేసిందని గుర్తుచేశారు. దేశంలో కాంగ్రెస్ అమలు చేయబోతున్న ఐదు యువ గ్యారెంటీలను ప్రతి ఇంటి గడపగడపకూ తీసుకెళ్లేలా చూసి, ప్రజలకు వాటిని వివరించాలని సూచించారు. యువనేతలంతా శ్రమిస్తే మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని సురభి ధీమా వ్యక్తం చేశారు.

**ఎంపీగా గెలిపిస్తే యువతకు ఉపాధి కల్పిస్తా : నీలం**

పార్లమెంట్ ఎన్నికలలో తనను గెలిపిస్తే స్థానికంగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ హామీ ఇచ్చారు. ఇందుకోసం తాను రాష్ట్రీయ, దేశీయ కంపెనీలతో మాట్లాడి ప్రతి ఆరు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తానని తెలిపారు. అలాగే పార్లమెంటు పరిధిలోని గ్రామాలలో ఫిర్యాదుల బాక్సులను ఏర్పాటు చేసి, తద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అర్బన్ రూరల్ ప్రాంతాల్లోని రైతులకు న్యాయం జరిగేలా కన్జర్వేషన్ జోన్ నుండి ఆర్ వన్ జోన్ కి మార్చేందుకు కృషి చేస్తానన్నారు. ఇందుకోసం దీనిపై ప్రత్యేకంగా సీఎం దృష్టికి తీసుకెళ్లి, దాని అమలుకు చొరువ తీసుకుంటానని పేర్కొన్నారు. ముఖ్యంగా యూతు కొత్త ఓటర్లను ఈ ఎన్నికలలో చైతన్య పరచాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ గ్రామానికి కాంగ్రెస్ అమలు చేస్తున్న పథకాలను యూత్ కాంగ్రెస్ తీసుకెళ్లేనా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ పరిధిలోని మండలాల యూత్ ప్రెసిడెంట్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఇంద్రేశం పిఎన్ఆర్ టౌన్ షిప్‌లో..



కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళల పేదల పక్షాన నిలబడుతుందని మధు ముదిరాజ్ అన్నారు. పటాన్‌చెరు మండలం ఇంద్రేశం పిఎన్ఆర్ టౌన్ షిప్ కాలనీవాసులను ఆయన కలిసిన సందర్భంగా మధును వారు సన్మానించారు. నీలం మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని అభ్యర్థించారు. రానున్న రోజుల్లో మరిన్ని మౌలిక సదుపాయాలు, ఇతర సమస్యలు పరిష్కారానికి కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియూసి జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి,కాలనీవాసులు శ్రీకాంత్, జగదీష్, నాగేశ్వర్, భోజరాజు, సత్తయ్య, గోపి, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ భగలాముఖి శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు



శివంపేటలోని శ్రీ భగలాముఖి శక్తిపీఠం అమ్మవారిని ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ప్రత్యేకంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు జరిపించి, మధును ట్రస్టు సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మెదక్ డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, ఐఎన్ టియూసి జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, రవీందర్ రెడ్డి, గుర్రాల మల్లేష్, ఉదయ్ కుమార్, శివకుమార్, నాగులూరి మల్లేష్, వెంకట్ గౌడ్, ట్రస్ట్ సభ్యులు వెంకటేశ్వరశర్మ,, శివకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆత్మకూర్ శ్రీ ఆంజనేయ స్వామి వారి దర్శనం



ఆత్మకూర్ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు, టిఎస్ఐఐసి చైర్మన్, డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, పులిమామిడి రాజుతో కలిసి దర్శించుకున్నారు. ఈ ఆలయం నూతన విగ్రహ ప్రతిష్టను నిర్వహించారు. దీంతో ఆలయాన్ని దర్శించిన ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, నిర్మల జగ్గారెడ్డి, పులిమామిడి రాజుతో పండితులు సతీష్ శర్మ, మల్లికార్జున్ శర్మ ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ గంగన్న, పెద్దలు అమరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ పాషా, యూత్ ప్రెసిడెంట్ చారి, మైనార్టీ నాయకుదు చోట భాయ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

### చాకరిమెట్లలోని అంజన్నను దర్శించుకున్న నీలం మధు

మెదక్ జిల్లాలో విశిష్టత గాంచిన చాకరిమెట్లలోని అంజన్నస్వామి వారిని ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ దర్శించుకున్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని చాకరి మెట్లలోని శ్రీ సహకార ఆంజనేయ స్వామివారిని మెదక్ డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డిలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నీలం మధుతో ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు చేశారు. జెడ్పీటీసీ సుహాసిని, ఐఎన్ టియూసి జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, రవీందర్ రెడ్డి, లక్ష్మీపతిరావు, శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



### మంభాపూర్ ఆంజనేయ గుడిలో..



హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పటాన్‌చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండలం మంభాపూర్ ఆంజనేయ స్వామివారిని మధు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు జరిపించి, ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నర్సింగ్ రావు, ఐఎన్ టియూసి జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి, ప్రతాప్ రెడ్డి,మహిపాల్ రెడ్డి, ఆంజనేయులు, నర్సింలు, మల్లేష్, గోపాల్, సాయి చందర్ పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలతో వస్తున్న.. ఆశీర్వదించండి

**కాంగ్రెస్ పార్టీ సభకు భారీగా వచ్చిన మహిళలు**
**నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే రంజిత్ రెడ్డిని గెలిపించండి**

**శంషాబాద్, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** ఆరు గ్యారెంటీలతో మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చేవెళ్ల నియోజకవర్గంలోని ప్రతి గడపకు అందిస్తామని రంజిత్‌రెడ్డి అన్నారు. శంషాబాద్ మండల పరిధిలోని తొండపల్లి ప్రవేట్ ఫంక్షన్ హాల్‌లో మండల అధ్యక్షులు శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సభలో ముఖ్యఅతిథిగా చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. గడ్డం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించండి. బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండని వ్యక్తిగా అపాయింట్మెంట్ ఉంటే తప్ప కలవని వ్యక్తిగా ప్రజల్లో గుర్తింపు పొందారని తెలిపారు. గతంలో ఐదు సంవత్సరాలు ఎంపీగా ఉండి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు





నిర్వహించామన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన మైనార్టీ వర్గాల పార్టీ అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి. దేశంలో కాంగ్రెస్ ప్రభంజనం వీస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ వ్యాపారులను ఇబ్బంది పెడుతుంది అన్నారు. నిత్యవసర వస్తువులు ఆకాశాన్ని అంటాయన్నారు. వీటన్నిటిని అదుపులోకి తేవాలన్న కాంగ్రెస్ పార్టీ దేశంలో అధికారంలోకి రావాలన్నారు. కాంగ్రెస్ పార్టీని చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేట్ ఫెడరేషన్ చైర్మన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు సదాలక్ష్మి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జెల్ పల్లి నరేందర్, మున్సిపల్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ సంజయ్ యాదవ్, అధికార ప్రతినిధి మైలారం సులోచన, బాలరాజ్, ఎంపీటీసీ తోంట గౌతమి అశోక్, ధనంజయ్, పెద్ద గోల్కొండ మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, నజీర్ ,ప్రవీణ్, లింగం, మాజీ ఎంపీటీసీ కిషన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హనుమంతుడి అనుగ్రహం మనందరిపై ఉండాలి

**డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి**

**సిటీబ్యూరో (జనంసాక్షి) :** జై హనుమాన్ జయంతిని పురస్కరించుకొని తార్నాక డివిజన్ హనుమాన్‌నగర్‌లోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆలయానికి వెళ్లి అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, తెలంగాణ కార్మిక విభాగం అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శ్రీ మోతె శోభన్ రెడ్డి. వారు మాట్లాడుతూ.. ఆంజనేయుడు ఎప్పుడు సత్యం బాటలోనే పయనించాడని, మనమందరం కూడా ఆయన మార్గంలోనే నడుచుకుంటూ రామరాజ్యానికి అడుగులు వేద్దామని పిలుపునిచ్చారు. హనుమంతుడి అనుగ్రహంతో మన జీవితాల్లోని కష్టాలన్నీ తొలగిపోయి, ఎల్లప్పుడు సుఖసంతోషాల నడుమ జీవించాలని ప్రార్థిస్తూ, ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.



# అందరినోట అభివృద్ధి ప్రదాత రంజితే..



**రాజేంద్రనగర్ (జనంసాక్షి) :** చేవెళ్ళ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి. రంజిత్ రెడ్డి తరఫున వారి సతీమణి గడ్డం సీతారెడ్డి రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీ, ఐదో వార్డు, పాషా కాలనీలోని హ్యాపీ హెూమ్స్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం సీతారెడ్డి కాంగ్రెస్ పార్టీ గెలిస్తే పేదలకు ఆరు గ్యారంటీ వస్తాయని చెప్పి హస్తం గుర్తుకే ఓటేయాలని గుర్తు చేశారు.

# కొండా విశ్వేశ్వరెడ్డి గెలుపును ఎవ్వరు ఆపలేరు

**మండల అధ్యక్షుడు దేవర పాండురంగా రెడ్డి**

**చేవెళ్ల, ఏప్రిల్ 23 (జనంసాక్షి)** చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా భారీ మెజార్టీగా గెలిపించాలని చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షులు పాండురంగ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం చేవెళ్లలో ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో మండల అధ్యక్షులు పాండురంగారెడ్డి మాట్లాడుతూ... ప్రజల్లో ప్రతి వ్యక్తికి నరేంద్ర మోడీపై ఉన్న విశ్వాసం మరియు విశ్వేశ్వర్ రెడ్డి పై ఉన్న నమ్మకాన్ని ఎవరు ఆపలేరని ఎవరు ఎన్ని మాటలు చెప్పినా ఎవరు ఎంత మభ్యపెట్టిన విశ్వేశ్వర్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు అన్నారు. అదేవిధంగా ఈ దేశానికి నరేంద్ర మోడీ నాయకత్వం అదేవిధంగా మన చేవెళ్ల పార్లమెంట్



పరిధికి విశ్వేశ్వర్ రెడ్డి సేవలు ఎంతో అవసరం వారి ద్వారానే మన ప్రాంతం మన రాష్ట్రం మన దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి, బిజెపి నాయకులు అడ్డేట్ల శ్రీనివాస్ వైభవ్ రెడ్డి, కిచ్చన్నగారి వెంకట్ రెడ్డి మధుసూదన్ రెడ్డి, కనకమామిడి మల్లారెడ్డి, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ అల్లాడ శ్రీనివాస్ రెడ్డి, బిజెపి టౌన్ అధ్యక్షులు గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఐటీసీలు అధ్యక్షులు అభిషేక్ రెడ్డి, బీజేవైఎం మధుసూదన్ రెడ్డి, మధుకర్ రెడ్డి, ప్రకాష్, బబ్లు, గణేష్, విష్ణు, మచ్చేందర్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, భరత్ రెడ్డి, చాకలి శ్రీనివాస్, శివ, శంకర్, మిట్టుట్ ఉన్నారు.

# ఘనంగా వీర హనుమాన్ జయంతి వేడుకలు



**కడ్తాల్ ఏప్రిల్ 23 (జనంసాక్షి):** రక్షించవేమయ్యా శ్రీరామదూత అంటూ కడ్తాల్ మండల కేంద్రంలో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.స్థానిక హనుమాన్ ఘాట్ వద్ద నిర్వహించిన వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ వీరాంజనేయ స్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి యాట నరసింహ్మ మాట్లాడుతూ ప్రజలందరికీ ఆధ్యాత్మిక చింతనతోనే సమాజంలో శాంతి సామరస్యం విరాజిల్లుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసీసీ ప్రధాన కార్యదర్శి బిక్యా నాయక్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిచ్య నాయక్,ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్,మండల కో ఆప్షన్ సభ్యుడు జాంగిర్ బాబా,నాయకులు గురిగల్ల లక్ష్మయ్య,మల్లేష్ గౌడ్,లక్ష్మణ్ నాయక్,సత్యం యాదవ్,ఇమ్రాన్ బాబా,రామకృష్ణ,రామచంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల స్వరక్షణ కోసం కరాటే ముఖ్యం

**యాచారం సీఐ శంకర్ కుమార్ నాయక్**

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 23 (జనంసాక్షి) :** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి ఉన్నత పాఠశాలలో బాలిక సాదికరక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా యాచారం సీఐ. శంకర్ కుమార్ హాజరయ్యారు ఈ





సందర్భంగా విద్యార్థులు పాఠశాల ఆవరణలో కరాటే ప్రదర్శించడం జరిగింది. సర్కిల్ ఇన్స్పెక్టర్ విద్యార్థినిలు ప్రదర్శనలను మెచ్చుకోవడం జరిగింది.బాలికల స్వ రక్షణ కోసం. కరాటే నేర్చుకోవడం చాలా ముఖ్యమైనది పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట రామ శాస్త్రి, ఉపాధ్యాయులు రమావత్ కిషన్, వెంకట్ రెడ్డి, పద్మశ్రీ, శ్రీలత, అరుణ, విజయరాణి, మల్లీశ్వరి, సుధారాణి, మురళీధర్, పరమేష్, బోజయ్య, అజయ్ రాథోడ్, సురేష్, లక్ష్మణ్, కరాటే మాస్టర్ వెంకటేష్,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.